కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 22, నవంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## కాంగ్రెస్ గెలిచేది లేదు..

# సచ్చేదీ లేదు

### ఆ పార్టీకి 20 సీట్లే..
### మధిర సభలో సీఎం కేసీఆర్..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో** కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సచ్చేది లేదు.. ఆ పార్టీకి 20 సీట్లే వస్తాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మధిర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌కు మద్దతుగా ప్రసంగించారు. ఇవాళ కాంగ్రెసోళ్లు కొత్త డ్రామా మొదలు పెట్టిండ్రు. కాంగ్రెస్‌లో ఇవాళ డజన్ మంది ముఖ్యమంత్రులు ఉన్నారు. వాడు గెలిచేది లేదు సచ్చేది లేదు. గ్యారెంటీగా చెబుతున్నా.. మళ్ల గదే 20 సీట్లు. 20 లోపే ఇంకా. ఇవాళ మధిర పర్యటనతో 70 నియోజకవర్గంలో మాట్లాడుతున్నా. నేను ఇంకా 30 నియోజకవర్గాలు వెళ్లాల్సి ఉంది. అయింతా 30 పోతే ఇంకా ఊడ్సుకపోతది కాంగ్రెస్. నేను ఎట్లేట్ల పోతనో.. అట్ల ఊడ్సుకోని పోతున్నది కాంగ్రెస్. ఏం లేదు అంత వట్టిదే డంబాచారం. చాలా బ్రహ్మాండంగా పాత మెజార్టీ కంటే రెండు సీట్లు పెంచుకొని బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుంది. అందులో మీకు ఎలాంటి అనుమానం అవసరం లేదు అని కేసీఆర్ మిగతా 2లో..






# నేను మీ వాడిని..

- పదిహేను ఏండ్లుగా మీతో కలిసి ఉన్నవాడిని
- మరోసారి ఆదరించండి సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర పిలుపు

సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

నేను మీవాడిని, పదిహేను ఏండ్లుగా మీతో కలిసి ఉన్న వాడిని.. ఐదేండ్లకొకసారి వచ్చేవాళ్లను కాదు పదిహేను ఏండ్లుగా మీతో మీమధ్యలో ఉన్నవాళ్లను ఎన్నుకోండి అని సత్తుపల్లి బీఆర్ఎస్ మిగతా 3లో..







### మధిరలో బీఆర్ఎస్‌కు

# బిగ్ షాక్..

కాంగ్రెస్ గూటికి ఎంపీపీ మెండెం లలిత వెంకన్న దంపతులు

2

## కాంగ్రెస్ గెలిచేది లేదు

# సచ్చేది లేదు..

(మొదటిపేజీ తరువాయి..)

స్పష్టం చేశారు.

**దళితవర్గం భట్టికి ఓటు వేయొద్దు..:** మీరు కమల్ రాజ్‌ను గెలిపిస్తే లాభం జరగుదది కానీ.. ఈ భట్టి విక్రమార్కతో వచ్చేది ఏంది పోయేది ఏంది..? వట్టిగనే మిమ్మల్ని మాయమశ్చీంద్ర చేసి, నాకు ముఖ్యమంత్రి అని చెబుతుండు. ఆ పార్టీ గెలిస్తే కదా ముఖ్యమంత్రి. అదంతా అయ్యే పనికాదు. దళితవర్గం ఒక్క ఓటు కూడా భట్టి విక్రమార్కకు వేయొద్దు. ఈ పట్టి లేని భట్టి విక్రమార్కకు ఓటేస్తే మీకు వచ్చేది ఏంది..? పట్టులేనటువంటి, పట్టించుకోనటువంటి భట్టి విక్రమార్క మనకు చేసేది ఏంది..? ఆయన నియోజకవర్గానికే ఆరు నెలలకు ఒకసారి వస్తడు. చుట్టపు చూపులా వచ్చే మనిషి. అంతే కదా..? అని కేసీఆర్ ఉన్నారు.

**అమ్మను జూడు, బొమ్మను జూడు అని ఇప్పటికే మస్తుగ ఓట్లు గుద్దుకున్నరు.. మళ్ల ఇందిరమ్మ రాజ్యం తెస్తరట: సీఎం కేసీఆర్**

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతున్నా కొద్దీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీపై విమర్శల వాడిని పెంచుతూపోతున్నరు. మంగళవారం మధిరలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఒరిగిందేమీ లేదంటూ ఏకిపారేశారు. ఇందిరమ్మ రాజ్యంల తెలంగాణకు




తీరని అన్యాయం జరిగిందని మండిపడ్డారు. ఎమర్జెన్సీ పెట్టి అందరినీ జైళ్లల్ల పడేసింద్రని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నరు తప్ప దళితుల కోసం ఒక్క పని చేసింద్రా..? దళితబంధు లాంటి పథకం తెచ్చింద్రా..? తెస్తరా వాళ్ల జీవితంల..? తెచ్చే ఆలోచన వాళ్లకు ఉన్నదా..? ఇప్పుడు కాంగ్రెస్ గెలిస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తరట. ఇదివరకే అమ్మను జూడు, బొమ్మను జూడు అని మస్తుగ ఓట్లు గుద్దుకున్నరు. ఇందిరమ్మ రాజ్యంల ఎవరు బాగుపడ్డరు..? ఎవరికి ఏం ఒరిగింది..? ఇందిరమ్మ రాజ్యంల ఎమర్జెన్సీ పెట్టి అందర్ని తీస్కపోయ్ జైళ్లల్ల పడేసింద్రు. దళితులు దళితుల లెక్కనే ఉన్నరు. గిరిజనులు గిరిజనుల లెక్కనే ఉన్నరు. ఏం అభివృద్ధి లేదు, మన్ను గూడా లేదు.

కరెంటు రాలేదు. నీళ్లు రాలేదు. తెలంగాణకైతే మరీ అన్యాయం జరిగింది' అని సీఎం విమర్శలు గుప్పించారు.

'కాంగ్రెసోళ్లు ఏదో ఒకటి చెప్పి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నరు. మార్పు కావాల్నట.. ఏం మార్పు నాకు అర్థం కాదు. మరె మార్పు గావాల్నంటె ఈడ భట్టి విక్రమార్కను కూడా మార్పు జెయ్యాలె గదా..? ఇట్ల ఒట్టి కథలు చెప్పి మిమ్మల్ని ఏమారుస్తరు. జాగ్రత్తగా ఉండాలె. నేను బోనకల్ మండలానికి వచ్చి మక్క చేలు చూస్తందుకు పోయిన. వర్షం పడి కరాబ్ అయినయ్. ఆన్ ది స్పాట్ ఎకరానికి రూ.10 వేలు నష్టపరిహారం ప్రకటించిన. తిరిగొస్తుంటే 20, 25 మంది దళిత ఆడబిడ్డలు కారు ఆపింద్రు. నేను దిగి ఏందమ్మా అని అడిగిన. సార్ బోనకల్లుకు కూడా దళితబంధు పెట్టుంద్రి, మేం మారిపోయినమ్ అన్నరు. దాంతో బోనకల్ మండలానికి కూడా దళితబంధు ప్రకటించిన' అని చెప్పారు. 'ఇప్పుడు మిమ్మల్ని ఒక్కటే అడుగుతున్న మీరు మధిర నియోజకవర్గంలో కమల్‌రాజ్‌ను గెలిపించండి. నేను నియోజకవర్గం అంతటికీ ఒకేసారి దళితబంధు ప్రకటిస్తనని హామీ ఇస్తున్నా. కరీంనగర్, హుజూరాబాద్‌లో 20 వేల కుటుంబాల చొప్పున ఇచ్చినట్టే మధిరలో కూడా ప్రతి కుటుంబానికి దళితబంధు ఇప్పిస్తనని నేను మనవి చేస్తున్నా' అన్నారు.

# భట్టికి మద్దతుగా మధిరలో టీఎస్‌జేఏసీ, ఓయూ జేఏసీ విస్తృత ప్రచారం

- విద్యార్థుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో కెసిఆర్ కుటుంబమే బాగుపడింది..
- రాష్ట్రంలో నిరుద్యోగం విలయ తాండవం చేస్తుంది.
- మళ్లీ కేసీఆర్ వస్తే నిరుద్యోగుల ఆత్మహత్యలు తప్పవు..
- కాంగ్రెస్ వస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు..
- కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించండి.
- మధిరలో టీఎస్ జేఏసీ, ఓయూ జెఏసి నాయకుల పిలుపు...

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ



నేత బట్టి విక్రమార్క కు మద్దతుగా టీఎస్ జేఏసీ, ఓయూజేఏసీ పూసల రమేష్, అధ్యక్షులు సాగబోయిన పాపారావు ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద, డిగ్రీ కళాశాలలో, వ్యాపార సముదాయాలలో షాప్ టు షాప్ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార ప్రారంభ చూచికంగా బట్టి సతీమణి మల్లు నందిని చేతుల మీదుగా టీఎస్ జేఏసీ , ఓ యు జెఏసి టీ షర్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్ జేఏసీ చైర్మన్ పూసల రమేష్ అధ్యక్షులు, సాగబోయిన పాపారావు మాట్లాడుతూ విద్యార్థుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో ఏమీ అభివృద్ధి చెందిందంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే ఆర్థిక పురోగతి సాధించింది అని అన్నారు. విశ్వవిద్యాలను నిర్వీర్యం చేస్తూ నిరుద్యోగ సమస్యని తీర్చకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. కెసిఆర్ పెద్ద కొడుకు అని పెన్షన్లు తీసుకుంటున్న తల్లులు తమ కన్న కొడుకులను ఉద్యోగాలకి ఉపాధికి దూరం చేయడం ఎంతవరకు సరైనదని పేర్కొన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కేసిఆర్ నీ గద్య దించాలని పిలుపునిచ్చారు.



# మధిరలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి

ముదిగొండ మండలం పెద్ద మండవ గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చి భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎంపీపీ దంపతులు హస్తం గుర్తుకు జై కొట్టారు. మధిర ఎంపీపీ దంపతులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. వారం రోజుల్లో కాంగ్రెస్ గూటికి చేరిన ఇద్దరు బిఆర్ఎస్ ఎంపీపీలు చేరారు. కాంగ్రెస్ లోకి కొనసాగుతున్న బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకుల చేరికలతో కాంగ్రెస్ లో జోష్ పెరిగింది. కాంగ్రెస్ దూకుడుకి ఖంగు తింటున్న టిఆర్ఎస్ అభ్యర్థి. ఎంపీపీ లలిత మాట్లాడుతూ.. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అన్నమాట రాష్ట్రంలో వచ్చేనెల 3న నిజం కాబోతున్నదని అన్నారు. భట్టి విక్రమార్క గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నే నాకు నిజమైన అభయహస్తమని అన్నారు.



# పాలేరులో ఎర్ర జెండా ఎగరడం ఖాయం

**- కండువాలు మార్చే వారిని ఓడించండి: తమ్మినేని**

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

పాలేరులో ఎర్రజెండా ఎగరడం ఖాయమని పాలేరు సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని రెడ్డిపల్లి, పల్లెగూడెం, పోలేపల్లి, గోళ్లపాడు, ఊటవాగు తండా, తీర్దాల, డాక్య తండా, మద్దివారి గూడెం, పోలిశెట్టి గూడెం, మంగళగూడెం గ్రామాల్లో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ గ్రామాన తమ్మినేనికి జనం నీరాజనం పలికారు. పూలమాలలతో, హారతులతో మహిళలు, యువతీ,యువకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సభలల్లో తమ్మినేని మాట్లాడుతూ అనుక్షణం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషిచేసి సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. దళితుల, గిరిజనుల, అట్టడుగు వర్గాల సమస్యల పైన నిత్యం ప్రభుత్వాలతో పొట్లాడి, ప్రశ్నించే కమ్యూనిస్టు నాయకులను చట్టసభల్లోకి పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పాలేరులో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు బడా కాంట్రాక్టర్లని డబ్బు సంచులతో ప్రజలను ప్రలోభ పెట్టేందుకు వస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో వారి మాయమాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.వారు ఒక గుర్తుపై గెలిచి అధికారంలో ఎవరు ఉంటే వారి పక్షాన చేరుతారని,కండువాలు మార్చే నాయకులను ఓడించి నిజాయితీపరులకే పట్టం కట్టాలని తెలిపారు.తన తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని 50 ఏళ్లుగా పట్టిన జెండాను విడవకుండా పేదల కోసం పనిచేస్తున్నానని,ఎర్రజెండా చరిత్రను,తన చరిత్రను గుర్తుంచుకొని ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలో ఐదో నెంబర్ పై ఉన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్,మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్,నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు, మద్ది వెంకటరెడ్డి,కొప్పుల రామయ్య,లాల్ బాబు,దుండిగల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలను తనిఖీ చేసిన సిపిడి బృందం

బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:

మండలంలోని బ్రాహ్మణపల్లి కలకోట, ఆళ్ళపాడు ప్రాథమిక పాఠశాలలను మంగళవారం సి పి డి ( కంటిన్యూస్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ) బృందం సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న తొలిమెట్టు కు సంబంధించి సమగ్ర అంశాలను పరిశీలించారు. తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలు, ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని రకాల రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో వృత్తి నైపుణ్య అభివృద్ధి నిరంతరం మెరుగుపరుచుకునే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కనీస సామర్థ్యాల సాధనే తొలిమెట్టు లక్ష్యమని తెలిపారు. ఉపాధ్యాయులు పనితీరు బాగుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు ప్రవీణ్ కుమార్, అనిల్ కుమార్, శ్రావణ్ కుమార్, సునంద పాల్గొన్నారు.

# నేను మీ వాడిని..

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య అన్నారు. రామగోవిందాపురం గ్రామంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించామని తెలిపారు. ప్రతివాడలో సీసీ బీటీరోడ్లు నిర్మించుకున్నామనీ, ఆసరా కింద రెండు వేలు..నాలుగు వేలు అందిస్తున్నామని అన్నారు. కళ్యాణ లక్ష్మీ కింద లక్ష రూపాయలను ఇస్తున్నం, రైతుబంధు కింద పదివేలు ఇస్తున్నామని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక ఆసరా ఆరు వేలు ఇస్తామనీ, రైతుబంధు కింద పదహారు వేలు ఇస్తామనీ, ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా కింద ఐదు లక్షలను ధీమా ఇస్తామన్నారు. అర్హులైన ప్రతి మహిళకు మూడు వేల రూపాయల భృతిని ఇస్తామన్నారు. అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని దీవించండి..కారు గుర్తుకు ఓటేయండి..బీఆర్ఎస్ ను గెలిపించండని సండ్ర అన్నారు.

# భట్టి విక్రమార్కను గెలిపిస్తాం

- తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఆశయాలు నెరవేరుస్తాం
- మా గ్రామంలో కాంగ్రెస్ మెజారిటీ చూపిస్తాము
- మా గ్రామాన్ని అభివృద్ధి చేసిన దాత భట్టి
- ఎన్నికల ప్రచారంలో బోనకల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు



బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:

మండల కేంద్రంలో సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ప్రచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జోరుగా సాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత భట్టి విక్రమార్కను గెలిపించుకుంటామని, మా గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ చూపిస్తామని, బోనకల్ గ్రామానికి అభివృద్ధిని చేసిన దాత భట్టి విక్రమార్క అని, మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోరని, మండల వ్యాప్తంగా నాలుగోసారి భట్టి విక్రమార్క గెలుపు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రజలు ఎదురుచూస్తున్నారని, మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క చేసిన అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులై మరల భట్టి విక్రమార్కను గెలిపించే దానిలో నియోజకవర్గ ప్రజలు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆరు గ్యారెంటీలను గడపగడపకు ప్రచారంలో భాగంగా గ్రామ కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువతరం అందరూ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కృషితో పనిచేస్తున్నారు. 6 గ్యారంటీలను ప్రతి ఒకరికి అవగాహన కల్పించాలనే ఆలోచన ప్రతి ఒక్కరికి రావాలని కాంగ్రెస్ పార్టీ దేశంలోనే ఒక ప్రధాన పార్టీగా భారతదేశ నిర్మాణంలో అనుభవం ఉన్న పార్టీగా అవతరించిందనీ కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు ఎంతో అవగాహన ఉన్నదని, దేశం లో ఇందిరాగాంధీ రాజ్యం రావాలని ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పనిచేస్తున్నారని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసినదేమీ లేదని, పేద ప్రజలు, నిరుద్యోగుల బతుకులు మారాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని వారు గ్రామ ప్రజలను కోరారు. ఇందిరమ్మ ఇళ్లల్లో ఇప్పటికే చాలామంది హాయిగా నివసిస్తున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు చెందలేదని, కాంగ్రెస్ పార్టీ యొక్క పనితీరు ప్రతి ఒక్కరూ హృదయాల్లో ఉన్నదని, జై కాంగ్రెస్, జై భట్టి విక్రమార్క అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు అన్ని రకాల వస్తువులు, నిత్యవసర సరుకుల ధరలు అనుకూలంగా ఉంటాయని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే దానికోసం, రాష్ట్రంలో, జిల్లాల్లో, మండలాల్లో, గ్రామాల్లో కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా హస్తం గుర్తుపై ఓటు వేసి భట్టి విక్రమార్కను అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు. పేదలకు మేలు చేసే పార్టీగా మీ అందరి సహకారంతో అధికారంలోకి తేవాలని తెలియజేశారు. నాలుగో సారి కూడా మదిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క గెలుపు మీ అందరి సహకారంతో విజయ డంకా మోగించాలని, మధిర గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసే కార్యక్రమంలో బోనకల్ గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాట విజయాలే

# సీపీఎం ఎన్నికల ఎజెండా

- పోరాట వారసత్వం కలిగిన నాకు ఓటేసి గెలిపించండి
- సిపిఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా. శ్రీకాంత్
- ఖమ్మం టూ టౌన్ లో యర్రా.శ్రీకాంత్ కి పూలమాలలతో ఘన స్వాగతం పలికిన సీపీఎం శ్రేణులు, రోడ్ షో కి విశేష స్పందన



ఖమ్మం, కెరటం న్యూస్-(నవంబర్ 21):

ప్రజా సమస్యలపై పోరాట విజయాలే సీపీఎం ఎన్నికల ఎజెండా అన్ని ఆ పోరాట వారసత్వం కలిగిన నాకు ఓటేసి గెలిపించాలని సీపీఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రజలకు పిలుపిచ్చారు. స్థానిక ఖమ్మం టూ టౌన్ లోని బస్ డిపో రోడ్,మమిళ్ళగూడెం,రాపర్తి నగర్,బురాన్ పురం, యన్.యస్.పి క్యాంప్, రేవతి సెంటర్ ప్రాంతాలలో సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ ప్రజలకు అభివాదం చేస్తూ మోటర్ సైకిల్ ర్యాలీ రోడ్ షో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీపీఎం టూ కార్యకర్తలు పూలమాలలతో పూలు వేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతూ టూ టౌన్ ప్రాంతంలో సీపీఎం అధ్వర్యంలో మామిల్లగుడెం అండర్ రైల్వే బ్రిడ్జి, కొత్త బస్టాండ్ అవినీతి, రోడ్లు, డ్రైనేజీ అనేక రకాల సమస్యలపై నిరంతరం పోరాడింది సీపీఎం అన్ని అన్నారు.ఖమ్మంలో రెండు కార్పొరే ట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు.నేను సామాన్యుడిని అన్ని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని తెలిపారు.అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని, నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడుతానని,కావున మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు.ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఒట్టేయండి అన్ని.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, సీపీఎం జిల్లా నాయకులు తుమ్మ. విష్ణు, దొంగల.తిరుపతిరావు, నంధిపాటి. మనోహర్, సీపీఎం టూ టౌన్ కార్యదర్శి, బోడపట్ల. సుదర్శన్, నాయకులు మచ్చ. సూర్యం, లక్ష్మి,నర్రా.రమేష్,చింతల. రమేష్, తుడుం. ప్రవీణ్, జే.వెంకన్నబాబు, భూక్యా. ఉపేందర్ నాయక్, యాట.రాజేష్, బి.సాగర్, కే.రాజేష్, యమ్.డి. గౌస్, సి.యచ్. భద్రం,షేక్. హుస్సేన్, పకిర్ సాబ్, బి.ముత్తయ్య, వీరప్ప, స్వామి, లక్ష్మయ్య, గుమ్మడి. బిక్షం, నరపోగు. నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్‌యస్‌లో చేరిన యువజన నేత పారా ఉదయ్

ఖమ్మం, కెరటం న్యూస్-నవంబర్ 21:

నగరానికి చెందిన పారా ఉదయ్ కిరణ్ తన 500 మంది అనుచరులతో కలిసి బైక్ ర్యాలీగా వెళ్లి పారా బ్రదర్స్ సమక్షంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కండవ కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పారా సాయి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ గతంలో ఒక పార్టీని నమ్మి వెళ్లినందుకు అక్కడ ఒక వర్గానికి చెందిన వారికే నాయకత్వ నికి ప్రాధాన్యత ఇస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు.ఇక్కడ పువ్వాడ అజయ్ కుమార్ అన్ని వర్గాల వారిని అక్కున చేర్చుకుంటున్నారని కుల మతాలు లేకుండా అభివృద్ధి చేస్తున్నారని అందువల్లె నేను బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయ్యాను అని తెలిపారు.ఈ సందర్బంగా పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ తాను అప్ డేటెడ్ వర్షన్ అని తన ప్రత్యర్థి తుమ్మల ఓల్డ్ వర్షన్ అని ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు కాంగ్రెస్ పార్టీ చరిత్ర 150 ఏళ్లని,నా ప్రత్యేర్థి వయస్సు 72 ఏళ్ళని ఏ లెక్కన చూసినా మన యూత్ కు సెట్ అవ్వదని అన్నారు.ఇది లోకల్ పరిస్థితి అయితే....ఇక రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తర్వాత యూత్ ఐకాన్ కేటీఆర్ రెడీ గా ఉండనే ఉన్నాడని, మనకు ఇక తిరుగులేదని అన్నారు.